# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



News Portal Designing
Epaper Designing &
Web Hosting
Vn Media
+91 8099779988
vntelugudaily@gmail.com



సంపుటి : 3 సంచిక : 83 బుధవారం 30 ఏప్రిల్ 2025 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# రజతోత్సవ సభతో నయా జోష్!

- కేసీఆర్ ప్లాన్ ఫలించినట్లేనా?
- వరంగల్‌లో జరిగిన పార్టీ రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహించి ప్రజల దృష్టిని ఆకర్షించింది.
- ఈ సభ పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపేందుకు, నేతల ఆత్మవిశ్వాసం పెంచేందుకు ఉపయోగపడుతుందని విశ్లేషకుల అంచనా.
- బీఆర్ఎస్‌కు అధికారం వచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయం ఏర్పడేందుకు కూడా వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉపయోగపడుతుంది.

హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) తెలంగాణలో తన పూర్వ వైభవాన్ని సంపాదించుకునే దిశగా అడుగులు వేయడం మొదలుపెట్టింది. వరంగల్‌లో జరిగిన పార్టీ రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహించి ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఈ సభ పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపేందుకు, నేతల ఆత్మవిశ్వాసం పెంచేందుకు ఉపయోగపడుతుందని విశ్లేషకుల అంచనా. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ పాలనపై ఇప్పటికే అసంతృప్తి ఏర్పడ్డ నేపథ్యంలో ప్రజల దృష్టి బీజేపీవైపు కాకుండా బీఆర్ఎస్‌కు అధికారం వచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయం ఏర్పడేందుకు కూడా వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉపయోగపడుతుంది. 2023లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం అనూహ్యమే. దీంతో పార్టీ శ్రేణుల్లోనూ నైరాశ్యం నెలకొంది. ఆ తరువాత జరిగిన పార్లమెంటు, శాసన మండలి ఎన్నికల్లోనూ ఓటమే ఎదురు కావడంతో పరిస్థితులు ఇబ్బందిగా మారాయి. రాజకీయాలలో ఒడిదుడుకులు ఉండటం సహజం. రాజకీయ పార్టీలకు ఇలాంటి పరిస్థితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎదుర్కొన్నాయి. 1983 నుంచి 1989 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం - మిగతా3లో


# బీఆర్ఎస్ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది

- ఎన్‌డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్
- కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం బీఆర్ఎస్‌వాళ్లు తప్పుడు ప్రచారాలు చేశారు
- కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలు పెంచింది
- కమీషన్లకక్కుర్తి కోసం ప్రాణహిత డిజైన్ మార్చింది
- చివరకు తుమ్మిడిహెట్టి వద్ద కట్టాల్సిన బ్యారేజి... మేడిగడ్డ వద్ద వంద మీటర్ల హైట్ తో కట్టారు



హైదరాబాద్

మేడిగడ్డ ప్రాజెక్టు కట్టింది.. కూలిపోయింది.. ఈ విషయాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికగా ఇచ్చిందని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనేనని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై తెలంగాణ సచివాలయంలో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారాయన. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించింది బాధ్యత గల పౌరుడిగా మాట్లాడుతున్నా. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం బీఆర్ఎస్ వాళ్లు తప్పుడు ప్రచారాలు చేశారు. 16 లక్షల ఎకరాల ఆయకట్టు కోసం.. 38వేల కోట్లతో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం అనాడు వైఎస్సార్ శంకుస్థాపన చేశారు. కానీ - మిగతా3లో



# పాక్‌ను దెబ్బకు దెబ్బ తీయాలి

- ప్రధాని మోదీ నివాసంలో కీలక సమావేశం
- ఒకవేళ పాక్ కవ్వింపులకు పాల్పడితే రక్షణ పరంగా ఎలా తిప్పికొట్టాలి
- ఓ వైపు రక్షణ పరంగా దెబ్బకొడుతూనే.. దౌత్య పరంగా ప్రపంచ దేశాల ఎదుట పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టేలా ఎలా దెబ్బకు దెబ్బ తీయాలి

# కేసీఆర్ పగటి కలలు కంటున్నారు..

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విసుర్లు
- భూ భారతి చట్టం పేదలకు చుట్టం
- భూ భారతి చట్టాన్ని 9 నెలలు మేథోమధనం చేసి రూపొందించాం
- ధరణి చట్టంలో నాడు ఎలాంటి రూల్స్ లేవు
- భూ భారతి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుంది



కామారెడ్డి

కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మాజీ సీఎం కేసీఆర్ తట్టుకోలేక పోతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. మళ్లీ అధికారం కోసం కేసీఆర్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. మంగళవారం లింగంపేట్ మండలం షెట్‌పల్లిలో భూ భారతిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. భూ భారతి చట్టం పేదలకు చుట్టమని - మిగతా3లో



# పహల్గాం మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం

- కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగం కల్పిస్తాం
- ఉగదాడి మృతుడు సంతోష్ జగదలే కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది.
- జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా

# లబ్ధిదారుల్లో.. అయోమయం

- తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.
- ఈ ఇళ్ల నిర్మాణం విషయంలో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు.
- ప్రభుత్వం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే ఇళ్లను నిర్మించాలని షరతు
- రాష్ట్రంలో మొదటి విడతగా 70,122 ఇళ్లకు అనుమతులు ఇవ్వగా.. 2,830 మంది లబ్ధిదారులు ఇప్పటికే పునాది పనులు పూర్తి

హైదరాబాద్

పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇళ్ల నిర్మాణం విషయంలో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే ఇళ్లను నిర్మించాలని షరతు విధించడంతో ఈ పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో మొదటి విడతగా 70,122 ఇళ్లకు అనుమతులు ఇవ్వగా.. 2,830 మంది లబ్ధిదారులు ఇప్పటికే పునాది పనులు పూర్తి చేశారు. అయితే వీరిలో దాదాపు 280 మంది 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టారని అధికారులు గుర్తించారు. దీంతో వారికి మొదటి విడత బిల్లు రూ.లక్షను విడుదల చేయడానికి అధికారులు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో - మిగతా3లో






# ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడీకి చెక్

- చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- స్కూళ్లలో ఫీజులు ఎంత మేరకు ఉండాలనే అంశంపై ప్రభుత్వం విధివిధానాలు ఖరారు
- ఢిల్లీ ప్రభుత్వం చారిత్రాత్మక,సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది
- ఫీజుల స్థిరీకరణ,నియంత్రణ బిల్లు- 2025 ముసాయిదా బిల్లును ఈరోజు కేబినెట్ ఆమోదించిందని మీకు చెప్పడానికి నేను చాలా సంతోషంగా ఉన్నాను : ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

# ఎంట్రీ, ఎగ్జిట్ రూట్స్‌ను బ్లాక్ చేసి..

# ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగులోకి కీలక విషయాలు

పెహల్‌గామ్ ఉగ్రదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తును ముమ్మరం చేసింది. లోకల్ ఫొటోగ్రాఫర్లు, దుకాణదారులు, డ్రైవర్లను ఇలా దాదాపు 45 మంది ప్రత్యక్ష సాక్షులను పిలిచి విచారించింది. ఈ సందర్భంగా వారి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఈ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. బైసరాన్ లోయలో సందర్శకులు తప్పించుకునేందుకు వీల్లేకుండా ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను ఉగ్రవాదులు బ్లాక్ చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తమ వాంగ్మూలంలో తెలిపారు. ఇద్దరు ఉగ్రవాదులు ఎంట్రీ గేటు నుంచి లోపలికి ప్రవేశించినట్లు చెప్పారు. మరో ఉగ్రవాది ఎగ్జిట్ గేటు వద్ద ఎవరినీ బయటకు వెళ్లనీకుండా కాపలా కాసినట్లు తెలిపారు. తొలిసారి కాల్పులు మొదలైంది ఎగ్జిట్ గేటు వద్దే అని వివరించారు. దీంతో సందర్శకులు భయంతో ఎంట్రీ గేటువైపు పరుగులు తీయగా.. అక్కడ ఉన్న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ముందుగా ప్రవేశ ద్వారం వద్దకు వెళ్లిన టూరిస్ట్‌లను మహిళలు, పురుషులు రెండుగా విడిపోవాలని ఉగ్రవాదులు ఆదేశించారు. అయితే, అందుకు వారు నిరాకరించడంతో.. హిందూ, ముస్లింలు వేరు కావాలని చెప్పారు. అందుకు కూడా సందర్శకులు నిరాకరించారు. దీంతో వారు వరుసగా దాడులకు పాల్పడ్డారు. ఇక కాల్పులు జరిపే ముందు పర్యాటకులను కల్మా పఠించాలని కోరారు. కల్మా పఠించిన వారిని ఉగ్రవాదులు వదిలిపెట్టారు. ఇక ప్రవేశ ద్వారం నుంచి వచ్చిన నేవీ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్.. ఉగ్రవాదుల కాల్పులకు గురైన మొదటి వ్యక్తి. టూరిస్ట్ స్పాట్‌లోని టీ స్టాల్, ఫుడ్ స్టాల్ ప్రాంత



సమీపంలోనే అత్యధికంగా ప్రాణ నష్టం జరిగింది. దాడి అనంతరం ముగ్గురు ఉగ్రవాదులు సమీపంలోని అడవిలోకి పారిపోయినట్లు ప్రత్యక్షసాక్షులు తమ వాంగ్మూలంలో తెలిపారు. ఇక మరో ఉగ్రవాది దాడిలోపాల్గొన్న వారికి రక్షణ కల్పించేందుకు సమీపంలోని అడవిలో దాక్కొని ఉండొచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. దాడికి పాల్పడిన వారిలో ఇద్దరు ముష్కరులు సైనిక దుస్తులు ధరించగా.. ఒకరు సంప్రదాయ కశ్మీరీ డ్రెస్‌లో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తమ వాంగ్మూలంలో వెల్లడించారు.

# కశ్మీర్‌లో స్లీపర్‌సెల్స్ యాక్టివ్.. ఇంటెలిజెన్స్ హెచ్చరిక

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం దాడి ఘటనతో అక్కడ భారత ఆర్మీ హైఅలర్ట్‌లో ఉంది. మరోవైపు.. కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో 48 టూరిస్టు కేంద్రాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. వివరాల ప్రకారం.. పహల్గాం దాడి అనంతరం కశ్మీర? లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు నిఘావర్గాలు తెలిపాయి. దీంతో, కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. అనంతరం, కశ్మీర్‌లో ఉన్న 48 టూరిస్టు కేంద్రాలను ప్రభుత్వం మూసివేసింది. కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో వీటిని మూసివేస్తున్నట్లు పేర్కొన్న అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రదాడి ఘటనపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులను పాశవికంగా హతమార్చిన ఘటనపై చర్చించేందుకు జమ్ముకశ్మీర్ శాసనసభ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఉగ్రదాడి మృతులకు సంతాపసూచకంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించింది. పాశవికదాడిపై తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా ఓ తీర్మానాన్ని ఆమోదించింది.

**కశ్మీర్లో 48 టూరిస్ట్ 4 ప్రాంతాల మూసివేత**

దానికి ముందు సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ..





'బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్ర హోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాం.. భవిష్యత్తులో కూడా అడుగుతాం. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. ఉగ్రవాదం అంతమవుతుంది' అని పేర్కొన్నారు.

## సింధూ జలాల ఒప్పందం రద్దుతో..

# చీనాబ్ నదిలో పాకిస్థాన్‌కు తగ్గిన నీటి ప్రవాహం

న్యూఢిల్లీ: పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సిందూ జలాల ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీని ఫలితంగా చీనాబ్ నదిలో నీటి ప్రవాహం తగ్గినట్లు గుర్తిస్తున్నారు. శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. ఇండియా నుంచి పాకిస్థాన్‌లోకి చీనాట్ నది ప్రవహిస్తుంది. పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్ వద్ద ఉన్న మరలా హెడ్‌వర్క్స్ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని శాటిలైట్ చిత్రాల ద్వారా పసికట్టారు. ఒప్పందాన్ని సస్పెండ్ చేయడానికి ముందు ఏప్రిల్ 21వ తేదీన ఉన్న నీటి స్థాయిని, ఆ తర్వాత ఏప్రిల్ 26వ తేదీన బ్యారేజీ వద్ద ఉన్న నీటి స్థాయిని శాటిలైట్ చిత్రాల ద్వారా రిలీజ్ చేశారు. ఏప్రిల్ 26 తర్వాత బ్యారేజ్ వద్ద ఎక్కువగా బురుద, రాళ్లు పేరుకుపోయినట్లు గుర్తించారు. మరలా హెడ్‌వర్క్స్ వద్ద కొన్ని ప్రాంతాల్లో నీటి స్థాయి పూర్తిగా పడిపోయిందని, శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం స్పష్టం అవుతున్నట్లు కల్నల్ వినాయక్ భట్ తెలిపారు. శాటిలైట్ చిత్రాలను విశ్లేషించే ఆయన వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన తర్వాత ఇండియాలో చీనాబ్ నది నీటి స్టోరేజీ పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. చంద్ర, భాగా నదులు కలిసిన తర్వాత చీనాబ్ నదిగా మారుతుంది. మనాలీ, లేహ్ రూట్లో ఉన్న బరాలాచా లా పాస్ వద్ద ఆ నదులు కలుస్తాయి. చంబా మీదుగా నార్త్ వెస్ట్ రూట్లో చీనాబ్ నీరు జమ్మూకశ్మీర్‌లోకి ప్రవేశిస్తుంది. కిస్త్వార్, దోడా, రాంబన్, రియాసీ, జమ్మూ జిల్లాల మీదుగా ఆ నది ప్రవహిస్తుంది. ఆ తర్వాత పాకిస్థాన్‌లోని బవల్‌పూర్‌లో సట్లజ్ నదిలో కలుస్తుంది. ఈ నదిపై హైడ్రో పవర్‌ను అధిక




స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారు. భారత్ వైపునే సుమారు ఏడు వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. పాకిస్థాన్ వైపు చీనాబ్ నదిపై ఉన్న మరలా హెడ్‌వర్క్స్ బ్యారేజీ.. ఆక్నూర్ సెక్టార్‌లోని అంతర్జాతీయ బోర్డర్‌కు 8 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీనిపై ప్రధానంగా రెండు ఇరిగేషన్ లింకు కెనాల్స్ ఉన్నాయి. మరలా–రావి లింక్ కింద సుమారు 22 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. ఇక బంబన్‌వాలా–రావి–బెడియాన్–దీపాల్‌పుర్ కెనాల్ కింద సుమారు 4200 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. ఈ కెనాల్‌నే ఇచోగిల్ కెనాల్ అని కూడా పిలుస్తారు. హెడ్‌వర్క్స్, ఎంఆర్ఎల్ బ్యారేజీలను బ్రిటీష్ కాలంలో నిర్మించారు. 1906 నుంచి 1912 మధ్యలో వీటిని కట్టారు. పాకిస్థాన్‌లో ఉన్న గుర్జన్‌వాలా ప్రాంతానికి నీరు వెళ్తుంది. ఇక్కడ ప్రవహించే నీటికి మిలిటరీ ప్రాముఖ్యత కూడా ఉంటుంది. పాకిస్థాన్‌లో ఉన్న ఎక్కువ ఆర్మీ యూనిట్లు అన్నీ ఇక్కడ కెనాల్స్‌పై ఆధారపడుతుంటాయని రక్షణశాఖ నిపుణులు వెల్లడిస్తున్నారు. నీటి ప్రవాహం తగ్గడం వల్ల అది సైనిక సత్తాపై నేరుగా ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

## పాక్‌ను దెబ్బకు దెబ్బ తీయాలి



**ఢిల్లీ:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో కీలక సమావేశం ప్రారంభమైంది. మంగళవారం ప్రధాని మోదీ నివాసంలో ప్రారంభమైన ఈ సమావేశానికి త్రివిధ దళాదిపతులు హజరయ్యారు. వీరితో పాటు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్, సీడీఎస్ అనీల్ చౌహాన్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గత బుధవారం భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల తీరుతెన్నులు ఎలా ఉన్నాయి. భద్రతా బలగాల మొహరింపు వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు త్వరలో ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రలో పాక్ కవ్వింపులు చర్యలకు పాల్పడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలి. ఒకవేళ పాక్ కవ్వింపులకు పాల్పడితే రక్షణ పరంగా ఎలా తిప్పికొట్టాలి. ఓ వైపు రక్షణ పరంగా దెబ్బకొడుతూనే.. దౌత్య పరంగా ప్రపంచ దేశాల ఎదుట పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టేలా ఎలా దెబ్బకు దెబ్బ తీయాలనే తదితర అంశాలపై ప్రముఖంగా చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## పహల్గాం మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం



**ముంబై:** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మహారాష్ట్రకు చెందిన 6 కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మంగళవారంనాడు ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని, వారి పిల్లల చదువులు, కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. దేవేంద్ర ఫడ్నవిస్ అధ్యక్షతన మంగళవారంనాడిక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశంలో పహల్గాం మృతుల కుటుంబాలకు తొలుత సంతాపం ప్రకటించారు. అనంతరం మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉగదాడి మృతుడు సంతోష్ జగదలే కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది.

జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా

దీనికి ముందు, జమ్మూకశ్మీర్ ప్రభుత్వం పహల్గాం ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది.

## ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడీకి చెక్

**ఢిల్లీ :** ప్రైవేట్ స్కూళ్లల్లో అడ్డగోలు ఫీజుల దందాపై చరిత్రలో తొలిసారి ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ఢిల్లీ స్కూళ్లలో ఫీజులు ఎంత మేరకు ఉండాలనే అంశంపై ప్రభుత్వం విధివిధానాల్ని ఖరారు చేసింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోనుంది. ఫీజుల స్థిరీకరణ,నియంత్రణ బిల్లు- 2025పై ఢిల్లీ కేబినెట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పలు స్కూల్స్ ఏకపక్షంగా ఫీజుల పెంచుతున్నారంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఢిల్లీ కేబినెట్ మంగళవారం పాఠశాల ఫీజులను నియంత్రించడానికి చట్టాన్ని ఆమోదించింది. అనంతరం ఢిల్లీ సీఎం రేఖా గుప్తా మీడియాతో మాట్లాడారు. నా ఆనందానికి అవధుల్లేవు.ఢిల్లీ ప్రభుత్వం ధైర్యమైన నిర్ణయం నిర్ణయం తీసుకుంది. పలు స్కూల్స్ ఏకపక్షంగా ఫీజుల పెంచుతున్నారంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఢిల్లీ కేబినెట్ మంగళవారం పాఠశాల ఫీజులను నియంత్రించడానికి ఒక చట్టాన్ని ఆమోదించింది. ఢిల్లీ ప్రభుత్వం చారిత్రాత్మక,సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఫీజుల స్థిరీకరణ,నియంత్రణ బిల్లు- 2025 ముసాయిదా బిల్లును ఈరోజు కేబినెట్ ఆమోదించిందని మీకు చెప్పడానికి నేను చాలా సంతోషంగా ఉన్నాను'అని అన్నారు. ఢిల్లీలోని 1,677 పాఠశాలలు ఎయిడెడ్, నాన్-ఎయిడెడ్ లేదా ప్రైవేట్ అయినా, ఫీజులకు సంబంధించిన పూర్తి మార్గదర్శకం, విధానాన్ని నిర్ణయిస్తారు. చరిత్రలో మొదటిసారిగా, అటువంటి బిల్లును ప్రభుత్వం రూపొందిస్తోందన్నారు. విద్యా మంత్రి ఆశిష్ సూద్ మాట్లాడుతూ, కొత్త నిబంధనలను అమలు చేయడానికి మూడు కమిటీలను ఏర్పాటు చేస్తామని, పాఠశాల మౌలిక సదుపాయాల ఆధారంగా మూడు సంవత్సరాల పాటు ఫీజులను ప్యానెల్లు నిర్ణయిస్తాయని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొంటారని చెప్పారు. ఈ నెల ప్రారంభంలో ఢిల్లీలోని పలు స్కూళ్లు ఏకపక్షంగా ఫీజులు వసూలు చేస్తున్నాయంటూ తల్లి దండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి.ఫిర్యాదులతో పలు పాఠశాలలకు ఢిల్లీ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. తన ప్రభుత్వం పారదర్శకత, పిల్లల విద్యా హక్కు రక్షణకు కట్టుబడి ఉందని ఆ సమయంలో సీఎం రేఖా గుప్తా స్పష్టం చేశారు.

## ఐక్యత చాటాల్సిన తరుణమిది..

## మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ:** పహల్గాం దాడి నేపథ్యంతో ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే.. ఇటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వేర్వేరు ఈ ఇద్దరూ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖలు రాశారు. 2025 ఏప్రిల్ 22న పహల్గాం ఘటనలో అమాయక పౌరులపై జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడి జరిగింది. ఈ తరుణంలో ఐక్యత, సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉంది. అందుకే పార్లమెంట్ ఉభయ సభలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించండి. తద్వారా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలనే మన సమిష్టి సంకల్పానికి ఇది శక్తివంతమైన ప్రదర్శన అవుతుంది అని ఖర్గే తన లేఖలో ప్రస్తావించారు. ఇక తన లేఖలో రాహుల్ గాంధీ.. ప్రియమైన ప్రధానిగారూ.. పహల్గాం ఉగ్రదాడితో ప్రతీ భారతీయుడు రగిలిపోతున్నాడు. ఇలాంటి క్లిష్టతరుణంలో ఉగ్రవాదానికి మనమెంత వ్యతిరేకమో చాటిచెప్పాల్సిన అవసరం ఉంది. ఐక్యత ప్రదర్శించాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయి. అది పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల మాత్రమే సాధ్యపడుతుందని ప్రతిపక్షంగా మేం భావిస్తున్నాం. ఇక్కడే ప్రజాప్రతినిధులు తమ ఐక్యతను, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించగలరు.

# రజతోత్సవ సభతో నయా జోష్!

-మొదటిపేజీ తరువాయి

పార్టీ 1989 లోక్‌సభ ఎన్నికల్లో రెండు స్థానాలకే పరిమితమైంది. ఆ తర్వాత 1991లో 13 సీట్లు వచ్చాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్నారు. కానీ ఆయన ఒంటెద్దు పోకడల ఆరోపణలు, వ్యతిరేకత ఉందని తెలిసి సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వడం వంటి అనేకానేక కారణాల వల్ల 2023 ఎన్నికల్లో పార్టీ 39 సీట్లకే పరిమితమైంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ హెూదానైతే దక్కిం?చుకుంది కానీ.. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంతో కొంత నష్టం చేసింది. రేవంత్ రెడ్డి సర్కార్ కాళేశ్వరం, తదితర అంశాలపై విచారణ కమిషన్లు వేయడం కూడా పార్టీపై వ్యతిరేక ప్రచారం జరిగేందుకు అవకాశమిచ్చింది. దీన్ని అధిగమించడానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రజలలో వ్యతిరేకత పెంచడానికి కేసీఆర్ ఈ రజతోత్సవ సభను వాడుకున్నారు. తన పాలనకు, కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడాను వివరించి, ప్రస్తుతం తెలంగాణ ఆగమవుతోందని, అది చూసి తనకు దుఃఖం వేస్తోందని ఆయన చెప్పారు. అలాగే తెలంగాణ ఉద్యమం నాటి సంగతులు, 1956 నుంచి జరిగిన రాజకీయ పరిణామాలు అన్నింటినీ ప్రజలకు వివరించడం ద్వారా మరోసారి సెంటిమెంట్‌ను ప్రయోగించే యత్నం చేసినట్లు స్పష్టంగా బోధపడుతుంది. ఈ క్రమంలో 1956లో ప్రజలంతా తెలంగాణ, ఏపీలో కలపడానికి వ్యతిరేకించారని ఆయన చెప్పడం కొంత వక్రీకరించడమే అవుతుంది. ఎందుకంటే అప్పట్లో తెలంగాణ, ఆంధ్రులు కలవడానికి అంగీకరించని వారు కొంతమంది ఉండవచ్చు కానీ, హైదరాబాద్ శాసనసభలో ఉమ్మడి ఏపీకి అనుకూలంగా మెజార్టీ సభ్యులు మాట్లాడారు. అంతేకాదు.. అంతకుముందు ప్రముఖుల సారథ్యంలో తెలంగాణలో సైతం ఆంధ్ర మహాసభలు జరిగేవి. చరిత్రను ఎవరికి అనుకూలంగా వారు చెప్పుకోవచ్చు. అది వేరే విషయం. 2009లో సోనియాగాంధీ తెలంగాణ ప్రకటన చేయడం కీలకమైన మలుపు. టీఆర్ఎస్‌కు అప్పట్లో ఇద్దరు ఎంపీలే ఉండేవారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడం, తదనంతరం జరిగిన పరిణామాలలో తెలంగాణలోని కాంగ్రెస్ నేతలు పలువురు ప్రత్యేక రాష్ట్ర సాధనకు కట్టుబడి ఉండటం, చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ తెలంగాణకు అనుకూలంగా లేఖ ఇవ్వడం వంటి అంశాలు కలిసి వచ్చాయి. తెలంగాణ వాదంతో కాంగ్రెస్, టీడీపీలను కేసీఆర్ భయపెట్టగలిగారు. ఆ పార్టీలను తనదారిలోకి తెచ్చుకోగలిగారు. అంతవరకు ఉన్న రాజకీయ ఉద్యమం, ప్రజా ఉద్యమంగా మారే పరిస్థితులు ఏర్పడడం కలిసి వచ్చిన అంశం అని చెప్పాలి. ఏది ఏమైనా తెలంగాణకు సంబంధించినంత వరకు గతంలో నాయకత్వం వహించిన చెన్నారెడ్డి, తదితరులకు భిన్నంగా కేసీఆర్ పనిచేసిన మాట నిజం. టీడీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత తెలంగాణ వాదానికే కట్టుబడి రాజకీయం చేశారు. నిజానికి ఇదంతా గతం. ఇప్పుడు ఆ అంశాలను ప్రస్తావించి కాంగ్రెస్ ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు విలనే అని చెప్పడంలో హేతుబద్ధత ఎంత ఉందన్నది ఎవరికి వారు ఆలోచించుకోవాలి. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా అని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి, పొన్నం, సీతక్కలు ప్రశ్నించారు. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్నందున కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తారు. అదే పని కేసీఆర్ చేశారు. బీజేపీపై మాత్రం నామమాత్రపు విమర్శలు చేశారనే చెప్పాలి. అంత భారీ సభలో కేసీఆర్ ఒక్కరే మాట్లాడటం కూడా విశేషమే. సాధారణంగా ఇలాంటి సభలలో నాయకుడు వచ్చేలోగా పలువురు నేతలు మాట్లాడుతుంటారు. ఈసారి అలా చేయలేదు. కాకపోతే పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు అయిన కేటీఆర్ ప్రాముఖ్యతను మరింత పెరిగేలా ఈ సభలలో జాగ్రత్తపడ్డారని అనుకోవాలి. సభా వేదికపై కూడా కేసీఆర్‌తోపాటు ఆయన ఫోటో కూడా ఉంచారు. కేసీఆర్ తన స్పీచ్‌ను మరీ ఎక్కువ సేపు చేయలేదు. అంతేగాక.. పరుష పదాలతో కాంగ్రెస్‌ను తీవ్రంగా రెచ్చగొట్టే యత్నం కూడా చేసినట్లు అనిపించదు. కాంగ్రెస్ పాలనపై గట్టి విమర్శలే చేస్తూ, ప్రధానంగా తెలంగాణ ఆగమైందని, రియల్ ఎస్టేట్ పడిపోయిందని, రైతులు పాట్లు పడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రస్తావించి వాటిని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్లు ప్రస్తావించకుండా ప్రసంగించడం కూడా చెప్పుకోదగిన అంశమే. కాంగ్రెస్ పార్టీ హామీలపై బాండ్లు రాసిచ్చి ప్రజలను మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇందులో వాస్తవం ఉందని చెప్పక తప్పదు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన కొన్ని వాగ్దానాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపయోగం లేదని ఆయన తేల్చారు. తన పాలన గురించి చెబుతూ ప్రత్యేకించి రాష్ట్రంలో నీరు, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించడంలో నెంబర్ వన్‌గా ఉన్నామని, భూముల విలువలు పెరగడానికి దోహదపడ్డామని, రైతుబంధును అమలు చేయడం ద్వారా రైతులకు మేలు చేశామని ఆయన వివరించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతోందని, పోలీసులకు రాజకీయాలు వద్దని ఆయన సూచించారు. ఆయా సందర్భాలలో సభలోని వారిని కూడా ఇన్వాల్వ్ చేస్తూ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై చేస్తున్న ఆరోపణలు, అధిక అప్పుల భారం, ఫోన్ ట్యాపింగ్ తదితర అంశాల జోలికి వెళ్లలేదు. కేసీఆర్ స్పీచ్ ముగిసిన వెంటనే మంత్రులు గట్టిగానే జవాబు ఇచ్చారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, ఆయన చేసిన విమర్శలపై చర్చకు సిద్ధమని అన్నారు. పొన్నం ప్రభాకర్ అయితే గ్రీన్‌మ్యాట్ వేసి ప్రజలు అధికంగా వచ్చినట్లు చూపే యత్నం జరిగిందని ఆరోపించారు. కాకపోతే గతంలో మాదిరి కాకుండా, ఇప్పుడు కనుచూపు మేర కుర్చీలు వేశారు. రాజకీయ సభల నిర్వహణలో చాలా మార్పులు వస్తున్నాయి. ఏ పార్టీ సభ జరిగినా, గతంలో ఒకటి, రెండు బ్లాక్‌లు తప్ప, అంతా కిందే కూర్చునేవారు. ఇప్పుడు అలా చేయడం లేదు. విశేషం ఏమిటంటే కేసీఆర్‌పై విమర్శలు చేసిన మంత్రులలో పొంగులేటి, జూపల్లి గతంలో బీఆర్ఎస్ ప్రముఖులు. గత ఎన్నికల సమయంలో వారు కాంగ్రెస్ పక్షాన పోటీచేసి గెలిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకంటే చిన్నవాడు కావడం, కొందరు మంత్రులు గతంలో తన వద్ద పని చేసినవారు కావడం తదితర కారణాల వల్ల బహుశా ఆయన ఈగో సమస్య ఎదుర్కొంటున్నారని అది కేసీఆర్ స్పీచ్‌లో కనిపించిందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది కొంతవరకు నిజమే కావచ్చు. ఓవరాల్‌గా పరిశీలిస్తే రజతోత్సవ సభకు జనం బాగానే వచ్చారు. స్పందన కూడా బాగానే ఉంది. కానీ, ఇదే వరంగల్‌లో ఉద్యమ సమయంలో ఇంతకన్నా భారీ బహిరంగ సభలే జరిగాయి. అయినా భారీ సభలే అన్నిటికి కొలమానం కావు. కాకపోతే జనంలో పార్టీ పట్ల ఒక నమ్మకాన్ని పెంచడానికి రజతోత్సవ సభ కొంతమేర అవకాశం కలిగిస్తుంది. కేసీఆర్ ఒక్కరే మాట్లాడడం వల్ల ఎంతవరకు ప్రయోజనమో చెప్పలేం. కేసీఆర్ పూర్వపు స్పీచ్‌ల మాదిరి మరీ ఘాటుగా మాట్లాడలేదన్నది ఎక్కువ మంది అభిప్రాయం. అదేమీ తప్పు కాదు. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్లు ఉన్నప్పటికీ, ఈ సభ ద్వారా తాను మళ్లీ బయటకు వచ్చి జనంలో తిరుగుతానని కేసీఆర్ చెబుతున్నారు. ఇప్పటికీ కేసీఆర్ గ్లామర్ పైనే బీఆర్ఎస్ ఆధారపడి ఉన్న నేపథ్యంలో ఇది కీలకం.

## కేసీఆర్ పగటి కలలు కంటున్నారు..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. భూ భారతి చట్టాన్ని 9 నెలలు మేథోమథనం చేసి రూపొందించామని అన్నారు. పేదల సంక్షేమమే ఇందిరమ్మ సర్కారు లక్ష్యమని తెలిపారు. ధరణి చట్టంలో నాడు ఎలాంటి రూల్స్ లేవని చెప్పారు. భూ భారతి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ధరణితో రైతులు కార్యాలయాలకు చెప్పులరిగేలా తిరిగారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణితో ఏర్పడ్డ భూ వివాదాలన్నీ భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. కింది స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే స్పెషల్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. సర్వే అధికారులు లేనందున చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. త్వరలో 6 వేలమంది ప్రైవేటు సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. పాస్‌బుక్‌లో సర్వే మ్యాప్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పైలెట్ గ్రామాల్లో జూన్ 2వ తేదీ నాటికి వందశాతం భూ సమస్యలన్నీ తొలగిపోతాయని చెప్పారు. జూన్ 2వ తేదీ నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు అన్ని మండలాల్లో భూ వివాదాల పరిష్కారమవుతాయని తెలిపారు. మే 5వ తేదీ లోగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని.. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. రాబోయే ఐదేళ్లు 20 లక్షల ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించారు. తరతరాల నుంచి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

## బీఆర్ఎస్ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది

-మొదటిపేజీ తరువాయి



బీఆర్ఎస్ ప్రభుత్వం రీ ఇంజినీరింగ్, రీ డిజైనింగ్ చేసింది. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలు పెంచింది. కమీషన్లకక్కుర్తి కోసం ప్రాణహిత డిజైన్ మార్చింది. చివరకు తుమ్మిడిహెట్టి వద్ద కట్టాల్సిన బ్యారేజి...మేడిగడ్డ వద్ద వంద మీటర్ల హైట్ తో కట్టారు. దీని వల్ల ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగింది.

తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చే బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద తప్పు చేసింది. బ్యారేజీల నిర్మాణ సమయంలోనే లోపాలు తెలిసినప్పటికీ సరిదిద్దుకోలేదు. సుందిళ్ల, అన్నారం దగ్గర సాయిల్ టెస్ట్ చేయలేదు. ప్రారంభానికి ముందే లోపాలు బయటపడ్డాయి.. కానీ, బీఆర్ఎస్ ఒప్పుకోలేదు. దీంతో తీవ్ర నష్టం జరిగింది. కాళేశ్వరం డిజైన్లు ఒకలా ఉంటే.. మరోలా నిర్మాణం చేశారు. ప్రాజెక్టు కోసం 85 వేల కోట్లు అంచనా వేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం లోన్లు ఇవ్వలేదు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డ పరిశీలనకు వచ్చింది గత ప్రభుత్వం పాలనలోనే. మేడిగడ్డ లో డిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ గత ప్రభుత్వ హయంలోనే ఇచ్చారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అథారిటీ బిల్లుకు పార్లమెంట్‌లో బీఆర్ఎస్ మద్దతు పలికింది. దేశంలో 5600 బ్యారేజీలు, డ్యామ్‌లను ఎన్‌డీఎస్‌ఏ పర్యవేక్షిస్తోంది. దేశంలో ఏ బ్యారేజీకి ఎలాంటి సమస్య వచ్చినా ఎన్‌డీఎస్‌ఏ నుంచే అభిప్రాయం చెప్తుంది. ఎన్‌డీఎస్‌ఏలో జాతీయ అంతర్జాతీయ నిపుణులు ఉన్నారు. అలాంటిది ఎన్‌డీఎస్‌ఏ నిపుణులను సైతం బీఆర్ఎస్‌నాయకులు కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రంపై లక్షన్నర కోట్ల భారం పడుతోంది. ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులకు మిత్తి ఏడాదికి 16వేలు కట్టాల్సి వస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌కు లేఖ చేశాం. 14 నెలలు పరిశీలించి నివేదిక రూపొందించింది. గత ప్రభుత్వ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది తుమ్మెడిహట్టి దగ్గర రెండు ప్రాజెక్టులు కడతామన్నారు. తట్టెడు మట్టి కూడా పోయలేదు. పైగా అక్కడ నీటి లభ్యత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు.. లొకేషన్ పెద్ద మిస్టేక్. అది కూలినప్పుడు కేసీఆర్ సీఎంగా ఉన్నారు. వాల్స్, భీమ్స్‌లో రంధ్రాలు వచ్చాయని ఎన్‌డీఎస్‌ఏ పేర్కొంది. ఇంతకన్నా సిగ్గు చేటు ఉంటుందా?. సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి.. అనవసర మాటలు మాట్లాడుతున్నారు అని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. కాళేశ్వరాన్ని ఉపయోగించుకునే స్థితి లేదని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. రీడిజైన్ చేసి నిర్మాణం చేయాలని చెప్పింది. రిపోర్ట్ ఆధారంగానే ముందుకు వెళ్తాం ప్రాజెక్టు తప్పిదాలకు కారణమైన అధికారుల పై చట్టప్రకారం చర్యలు ఉంటాయి. అధికారులు తప్పిదాలు చేయడానికి కారణమైన వ్యక్తి గత ప్రభుత్వ పెద్ద కేసీఆర్ . చట్టప్రకారం గత ప్రభుత్వ పాలకులు, అధికారులపై చర్యలు ఉంటాయి. రాబోయే కేబినెట్ భేటీలో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ పై చర్చ జరుపుతాం. క్యాబినేట్ లో చర్చించిన తర్వాత ప్రాజెక్టు పై తదుపరి కార్యాచరణ ప్రకటన చేస్తాం.

# ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క రియాక్షన్

**వరంగల్, ఏప్రిల్ 29:** మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగలవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా



నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ బృందం కలిసింది. కాగా.. తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీవల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# రేవంత్, కేసీఆర్... ఒకటే మాట

## ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ డిమాండ్

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. పదేళ్లుగా వీరిమధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది. అయితే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు అంటారు. పార్టీ సిద్ధాంతం పరంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ ముఖ్యమైన మంత్రి కేటీఆర్ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తారు. కానీ, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో రేవంత్‌రెడ్డికి కేటీఆర్ మద్దతు తెలిపారు. ఇప్పుడు మావోయిస్టుల విషయంలో కేసీఆర్ మద్దతు తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో అసాధారణ పరిణామం చోటుచేసుకుంది. రాజకీయ ప్రత్యర్థులైన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మావోయిస్టు సమస్యపై ఒకే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఆపరేషన్ కగార్'ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఇద్దరూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కేంద్ర బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని తీవ్రతరం చేశాయి. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 30 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. అయితే, ఈ ఆపరేషన్ అమాయక గిరిజనులు, సామాన్య ప్రజలపై ప్రభావం చూపుతోందని రేవంత్, కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని తక్షణం నిలిపివేయాలని ఇద్దరూ డిమాండ్ చేశారు.మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నారని,





కేంద్రం కూంబింగ్ ఆపరేషన్లు, కాల్పులను ఆపి చర్చలకు ముందుకు రావాలని కేసీఆర్ వరంగల్‌లోని ఎల్కతుర్తి బీఆర్ఎస్ సభలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ తరపున కేంద్రానికి లేఖ రాస్తామని ఆయన ప్రకటించారు. మరోవైపు, శాంతి చర్చల కమిటీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, కేంద్రాన్ని కాల్పుల విరమణకు ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను సామాజిక కోణంలో చూస్తామని, శాంతి?భద్రతల సమస్యగా కాదని రేవంత్ స్పష్టం చేశారు.నక్సలిజం సమస్యపై చర్చలకు అనుభవం ఉన్న మంత్రి జానారెడ్డి సలహాలు తీసుకుని, ఇతర మంత్రులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సునిశితంగా వ్యవహరిస్తూ, కేంద్రంతో సమన్వయం చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. కేసీఆర్ కూడా ఈ అంశాన్ని బలంగా లేవనెత్తి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా ఒకరి విధానాలను మరొకరు తీవ్రంగా విమర్శించుకునే రేవంత్, కేసీఆర్ మావోయిస్టు సమస్య విషయంలో ఒకే గొంతుతో మాట్లాడటం తెలంగాణ రాజకీయాల్లో అరుదైన సంఘటన. ఈ ఏకాభిప్రాయం రాష్ట్రంలో శాంతి ప్రక్రియను బలోపేతం చేస్తుందా లేదా రాజకీయ లబ్ధికి ఉపయోగపడుతుందా అనేది చర్చనీయాంశం. ఈ అంశంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో వేచి చూడాలిమావోయిస్టు సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలనే రేవంత్, కేసీఆర్ ఉద్దేశం తెలంగాణలో శాంతి ప్రక్రియకు కొత్త దిశను ఇవ్వవచ్చు. ఈ సమస్యకు హింసాత్మక పరిష్కారం కాకుండా, చర్చల ద్వారా మార్గం సుగమం చేయాలనే ఇద్దరి నేతల ఆలోచన రాష్ట్రంలో సామాజిక సమస్యల పరిష్కారానికి ఒక ముందడుగుగా పరిగణించబడుతోంది. ఈ ఏకాభిప్రాయం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందో రాబోయే రోజులు తేల్చనున్నాయి.

## లబ్దిదారుల్లో అయోమయం




-మొదటిపేజీ తరువాయి

మార్పులు చేసుకుంటేనే బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేశారు. దీనిపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం అనేక సందర్భాల్లో చెప్పిందని వారు గుర్తు చేస్తున్నారు. అంతేకాకుండా, మోడల్ ఇళ్లను అందుబాటులో ఉంచి ఎలాంటి నిబంధనలు ఉండవని తెలిపిందంటున్నారు.ఇప్పుడు హఠాత్తుగా 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించాలని చెప్పడం సరికాదని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో పాటు అదనంగా తాము కూడా డబ్బులు ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. అయితే 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ పేర్కొంటోంది. ఈ మేరకు ఇండ్ల నిర్మాణాలు చేపడితేనే బిల్లులు వస్తాయని క్లారిటీ ఇచ్చారు.ఇక మే 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా యంత్రాంగాలకు గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ ఇంటి నిర్మాణాలను చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధితుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.. ఇచ్చోడ పోలీస్ స్టేషన్ సందర్శన





**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధి తుల పట్ల పోలీస్ సిబ్బంది బాధ్యతయుతంగా వ్యవ హరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ కుండా పర్యవేక్షించా లన్నారు. మంగళవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని త్వరితగతిన కేసుల పురో గతిని తెలుసుకొని తదుపరి కార్యచరణను అనుసరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, నేరస్తుల పట్ల వారి ప్రస్తుత సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రికార్డు చేయాలని ఆదేచించారు. సిబ్బంది క్రమశిక్షణతో కేటాయించిన విధులను సక్ర మంగా నిర్వర్తించాలని, అత్యవసర సమయంలో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ అవాంఛ నీయ సంఘటన చోటుచేసుకున్నప్పుడు నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకునే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఏ ఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడ సీఐ ఈ భీమేష్, ఎస్ఐ తిరు పతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం






**జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి**

**180 గంజాయి మొక్కలు స్వాధీనం**

**నలుగురిపై కేసు నమోదు, అరెస్ట్**

**గంజాయి విక్రయించిన , సాగుచేసిన ప్రభుత్వ పథకాలు అందకుండా చర్యలు**

**మాదకద్రవ్యాలపై 8712659973 నెంబర్ కు సమాచారం అందించాలి**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో :** గంజాయి పై ఉక్కు పాదం మోపాలి, ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాలను పూర్తిగా రూపు మాపాలి.. అనే లక్ష్యంతో జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు నిరంతరం మంచి సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్ జిలా ప్రజలు మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. మంగళవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సోమవారం ఇచ్చోడ మండలం సల్యాద గ్రామంలో అక్రమంగా పంట పొలాల మధ్యలో గంజాయి మొక్క లు సాగు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బంది ద్వారా దాడులు నిర్వహించగా, నలుగురూ రైతులకు చెందిన పంట పొలాలలో 180 గంజాయి మొక్కలు లభించినట్లు తెలిపారు. వీటి విలువ బహిరంగ మార్కెట్లో రూ. 18 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయిని ఆదిలాబాద్ జిల్లా నందు లభించకుండా, పండించకుండా, వ్యాపారం చేయకుండా, వినియోగిం చకుండా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. సల్యాద గ్రామానికి చహకటి సోనే రావ్, దుర్వ లవ కుశ్, అర్క జంగు బాపు, దుర్వా అరుణ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి సరఫరాదారులను, వర్తక దారులను, వినియోగదారులను, కనుగొనడం లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఏడీబీఎన్ఏబీ ఏర్పాటు చేశా మని, ఎలాంటి సమాచారాన్ని అందజేయాలన్న మెసేజ్ యువర్ ఎస్పీ నంబర్ 8712659973 కు సమాచారాన్ని అందించవచ్చని ఆయన సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడంలో కష్టపడ్డ సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్, సీఐ భీమేష్, ఎస్సై తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌ను లైట్ తీసుకున్న కేసీఆర్

**హైదరాబాద్ :** సంబరం అంబరాన్ని అంటింది.. ఉత్సాహం తారస్థాయికి చేరింది.. మొత్తంగా గులాబీ పార్టీ.25 ఏళ్ల వేడుక ఎల్కతుర్తి లో అంగరంగ వైభవంగా సాగింది.. ఒకరకంగా అనధికారిక దర్పంగా ఈ కార్యక్రమం సాగింది. ఇంతటి వేడుకలో పార్టీ నాయకులకు మాట్లాడే అవకాశం రాలేదు. కేవలం ఒకే ఒక్క వ్యక్తికి మాత్రమే ప్రసంగించే అవకాశం లభించింది.సిల్వర్ జూబ్లీ వేడుకలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ అధ్యక్షుడి హోదాలో మాట్లాడారు. దాదాపు గంట వరకు కేసీఆర్ ప్రసంగం సాగింది. తెలంగాణ రాష్ట్రంలో గడచిన 10 సంవత్సరాల కాలంలో ఏం చేశామో ఆయన చెప్పుకొచ్చారు? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల తెలంగాణ రాష్ట్రం వెనుకబడిపోయిందని ఆరోపించారు? తాము స్కీములు పెట్టి ప్రజలను బాగు చేస్తే.. కాంగ్రెస్ నాయకులు స్కామ్ లతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. గంటసేపు సాగిన మాజీ ముఖ్యమంత్రి ప్రసం గంలో కొత్తదనం కనిపించలేదు. పైగా ఆయన విమర్శలకు.. ఆరోపణలకు.. 10 సంవత్సరాల తన పరిపాలన వరకే పరిమితమయ్యారు. అంతేకాదు తెలంగాణకు మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ శత్రువు అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కాకుండా నాడు, నేడు కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నదని వివరించారు. మొత్తంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇన్ని రోజుల పాటు మౌనంగా ఉండి.. ఇప్పుడు బయటికి రావడం.. సభను భారీగా నిర్వహించడంతో.. కీలక వ్యాఖ్యలు చేస్తారని అందరూ అనుకున్నారు. కానీ దానికి తగ్గట్టుగా ఆయన మాట్లాడక పోవడం ఒకరకంగా భారత రాష్ట్ర సమితి శ్రేణులను నిరాశకు గురి చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గంటసేపు సాగిన కెసిఆర్ ప్రసంగంలో ఎక్కడా కూడా రేవంత్ పేరు వినిపించలేదు. కనీసం రేవంత్ పేరును ప్రస్తావించడానికి కూడా కేసీఆర్ ఇష్టపడలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించిన ఃఖీూ అధినేత కేసీఆర్..ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించలేదు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు బోల్తా పడ్డారని..ప్రభుత్వంలో ఉన్న నాయకులు..నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్, కేసీఆర్ మీద నిందలు వేస్తున్న కాంగ్రెస్ పాలకులు మంచిగా ఉన్న తెలంగాణను ఆగమాగం చేశారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ శాసనసభకు ఎందుకు రారని ప్రశ్నించేవారికి చెబుతు న్నానంటూ.. అసెంబ్లీలో తమ పార్టీ నాయకులు ప్రశ్నిస్తేనే ఈ ప్రభుత్వానికి సమాధానం చెప్పే దిక్కులేదని?అలాంటప్పుడు వాళ్లకు నేనెందుకంటూ సీఎం రేవంత్ పేరును ప్రస్తావించకుండానే కౌంటర్ ఇచ్చారు. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు అంశాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన కేసీఆర్..ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి పేరును ఎత్తలేదు. కనీసం ముఖ్యమంత్రి అనిగాని, సీఎం అనిగాని ప్రస్థావించలేదు. ఒకటి రెండు సందర్భాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరును ప్రస్తావించకుండానే ఆర్థిక మంత్రి అని మాట్లాడారు. కేసీఆర్ సుధీర్ఘ ప్రసంగంలో ఒక్కసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరును పలకకపోవడంపై తెలంగాణ రాజకీయవర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోం ది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షంలో భారత రాష్ట్ర సమితి.. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నాయి. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత భారత రాష్ట్ర సమితిపై ఉంది. ప్రజలకు మెరుగైన పాలన అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది. ఈ సమయంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పరిపాటి. ఎందుకంటే ప్రజా స్వామ్యం వర్ధిల్లుతున్న మనదేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతుంటాయి. పరస్పరం విమర్శ

## తెలంగాణ బ్రాండ్‌తోనే మామిడి ఎగుమతులు



**హైదరాబాద్ :** తెలంగాణ మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో పండించే మామిడి పండ్లను శుద్ధి చేసి, తెలంగాణ బ్రాండ్ పేరుతో రైతులే నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉద్యానశాఖ రూ.35 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు రూపొందించింది. తెలంగాణ మామిడికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. రాష్ట్రంలో ఏటా సుమారు ఆరు వేల టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుండగా.. అందులో వెయ్యి టన్నుల వరకు ప్రైవేటు కంపెనీల ద్వారా ముంబై, బెంగళూరుల మీదుగా విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఈ క్రమంలో మధ్యవర్తులు లాభాలు గడిస్తుండటంతో, రైతులకు సరైన ఆదాయం అందడం లేదు.ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఎగుమతులకు అవసరమైన అత్యాధునిక శుద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. దీనిలో భాగంగా, మామిడిపై ఉండే పురుగులను తొలగించే రేడియేషన్ ప్రక్రియ కోసం రూ.24 కోట్లతో అటామిక్ రీసెర్చ్ ఎనర్జీ యంత్రం, పండ్లను మెరిసేలా చేసే వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.5 కోట్లు, మామిడిని మగ్గబెట్టే హాట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.3 కోట్లు, నిల్వ కోసం కోల్డ్ రూమ్స్‌కు రూ.4 కోట్లు మరియు ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్ కోసం రూ.2 కోట్లు కేటాయించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బాటసింగారం పండ్ల మార్కెట్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్‌లను ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో కోహెడ అంతర్జాతీయ మార్కెట్ ప్రారంభమయ్యాక అక్కడ కూడా పదికి పైగా అత్యాధునిక ప్యాక్‌హౌస్‌లను నెలకొల్పాలని ఉద్యానశాఖ యోచిస్తోంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ మామిడి రైతులు నేరుగా అంతర్జాతీయ మార్కెట్‌లోకి ప్రవేశించి అధిక లాభాలు పొందడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా, తెలంగాణ మామిడి బ్రాండ్‌కు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మామిడి రైతులకు నిజంగా ఒక తీపి కబురుతెలంగాణలో ప్రధానంగా హిమాయత్, బంగినపల్లి, దశేరి వంటి రకాలు పండుతాయి. వీటికి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులకు అండగా నిలుస్తోంది. తాజాగా నిర్ణయం వారి ఆదాయాన్ని మరింత పెంచనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. ప్యాక్‌హౌస్‌లలో, ఎగుమతి ప్రక్రియలో అనేక మందికి ఉపాధి దొరకనుంది.

## 30న టెన్త్ రిజల్ట్స్

**హైదరాబాద్ :** తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదలకు రంగం సిద్ధమైంది. ఒకటి రెండు రోజుల్లోనే రోజుల్లోనే రిజల్ట్స్‌ను విద్యాశాఖ ప్రకటించనున్నట్లు సమాచారం. విడుదల తేదీని ఖరారు చేయాలని కోరుతూ పరీక్షల విభాగం ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలుస్తోంది. అఓ రేవంత్ రెడ్డి ఆమోదం లభించగానే ఫలితాలను విడుదల చేస్తారు. త్వరలో అధికారికంగా ఫలితాల విడుదల తేదీ ఖరారు కానుంది. అనంతరం వెంటనే తెలంగాణ ట్రిపుల్‌ఐటీ నోటిఫికేషన్ 2025 విడుదల కానుంది. 10వ తరగతిలో మంచి మార్కులతో పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజల్ట్స్ చెక్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ ఇదే.పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. విద్యార్థి దశలో 10వ తరగతి పరీక్షలు భవిష్యత్తుకు ఎంత కీలకమైనవో మనందరికీ తెలిసిందే. కెరీర్‌కు పునాదులు వేసుకునే క్రమంలో పదో తరగతి అనేది ఎంతో కీలకమైంది. అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు టెన్త్ పబ్లిక్ పరీక్షలంటే ఎంతో శ్రద్ధ చూపెడతారు.ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఎప్పుడూ ఉత్కంఠ ఉంటూనే ఉంటుంది. ఈక్రమంలో తెలంగాణ పదో తరగతి ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయా అని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫలితాలు విడుదల తర్వాత ఇంటర్మీడియట్, ట్రిపుల్ ఐటీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్ణయం తీసుకుంటారు.తెలంగాణలో మార్చి 21వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 తో ముగిశాయి. మొత్తం 2,650 కేంద్రాల్లో రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు టీఎస్ ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు రాసినట్లు సమాచారం. పలు ప్రాంతాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనలు మినహా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో.. తెలంగాణ ఎస్‌సీ బోర్డు ము?ల్యాంకనం నిర్వహించి ఆ ప్రక్రియను సైతం విజయవంతంగా ముగించింది.10బిష్ట్ర పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ ఏప్రిల్ 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 శిబిరాల్లో సమాధాన పత్రాల స్పాట్ మూల్యాంకనాన్ని నిర్వహించింది. అనంతరం మరోసారి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రీచెక్ చేసి ఫలితాలు కంప్యూటరీకరణ ప్రక్రియ సైతం పూర్తి చేశారు. అయితే.. ప్రభుత్వ అనుమతి రాగానే టీఎస్ ఎస్ఎస్‌సీ ఫలితాలు విడుదల చేయనున్నట్లు సమాచారం.

## సమన్వయంతో పుష్కర పనులు చేయాలి

**భూపాలపల్లి :** సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, టెంట్ సిటి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలు, జాయ్ రైడ్, సత్రం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో పనులు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్, పీఆర్, రవాణా, వైద్య తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఐపి ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్టు, స్టాళ్లు, కిడ్స్ జోన్ తదితర ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. విఐపి ఘాట్ వెళ్ళు రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమయం లేదని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.. పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యేక ఘాట్లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ పుష్కరాలలో ప్రత్యేకంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజి ఏర్పాట్లు, విద్యుద్దీకరణ చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుద్దీకరణ చేయాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పార్కింగ్, ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్ళడానికి అనువుగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, నళిని, ఆబ్కారీ ఈఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com